సాక్షి
అనంతపురం

శనివారం । 30 । సెప్టెంబర్ । 2023



చీనీ టన్ను రూ.19 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.19 వేలు పలికాయి.



రేపటి నుంచి 'రబీ'

అక్టోబర్ ఒకటి నుంచి రబీ సీజన్ ప్రారంభం కానుంది. నల్లరేగడి భూముల్లో పంటల సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు. 8లో

గరిష్టం/కనిష్టం
35.8°/ 22.4°

జిల్లా అంతటా శుక్రవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షం కురిసింది.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

- నేటి నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష'
- తొలిరోజు 34 ప్రాంతాల్లో వైద్య శిబిరాలు
- ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహణ
- అందుబాటులో 86 రకాల మందులు



'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వేలో భాగంగా శింగనమలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

అనంతపురం మెడికల్: ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా నూతన వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడంతో పాటు బోధనాస్పత్రులను బలోపేతం చేసింది. తద్వారా పేద ప్రజలకు కార్పొరేట్‌స్థాయి వైద్యాని ఉచితంగా అందిస్తోంది. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి వైద్యం అందించేందుకు 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఈ నెల 15 నుంచి జిల్లాలోని వివిధ పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రుల పరిధిలో ఉన్న ప్రజల ఆరోగ్య సమస్యలపై ఇంటింటా సర్వే చేపట్టింది. వైద్య సిబ్బంది ప్రజలకు ఏడు రకాల పరీక్షలు నిర్వహించింది. సమస్యలున్న వారు 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా శనివారం నుంచి జరిగే వైద్య శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టారు.

వైద్య శిబిరాలు నిర్వహించేది ఇక్కడే..

జిల్లాలోని రూరల్, అర్బన్ కలిపి 34 ప్రాంతాల్లో శనివారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. పీహెచ్‌సీల పరిధిలో ఉన్న బొమ్మేపర్తి, 85 నిట్టూరు, తక్కలపల్లి, నాయనిపల్లి, రెడ్డిపల్లి, ఏ నారాయణపురం, పంపనూరు, గరుడాపురం, యనుమలదొడ్డి, యాటకల్లు, భైరాసముద్రం, గోనబావి, మెచ్చిరి, కణేకల్లు, బెళుగుప్ప, ఉరవకొండ, శిరివరం, వంకరాజుకాలువ, శింగనమల, అమ్మలదిన్నె, గన్నెవారిపల్లి, యాడికి, ఎర్రగుడి, కసాపురం, వజ్రకరూరు, ఉండబండ, నేమకల్లు, గుడిసెలపల్లిలోని వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, అర్బన్ పరిధిలో అనంతపురంలోని హమాలీ కాలనీ, తాడిపత్రిలోని శ్రీనివాసపురం, కళ్యాణదుర్గంలోని ఒంటిమిద్ది, రాయదుర్గం, గుత్తి, గుంతకల్లులోని తిలక్‌నగర్ యూపీహెచ్‌సీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

136 మంది వైద్యుల నియామకం

కలెక్టర్ గౌతమి ఆదేశాలతో డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఇ.భ్రమరాంబదేవి వైద్య శిబిరాలకు వచ్చే వారిని స్క్రీనింగ్ చేయడానికి 136 మంది వైద్యులను నియమించారు. అందులో 68 మంది స్పెషలిస్టు వైద్యులు, మిగతా 68 మంది మెడికల్ ఆఫీసర్లు క్యాంపుల్లో ప్రజలకు వైద్య సేవలందిస్తారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్యాంపులు నిర్వహిస్తారు. ఇప్పటికే సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి 86 రకాల మందులను వైద్య శిబిరాలకు పంపేలా డీఎంహెచ్‌ఓ చర్యలు తీసుకున్నారు.

పర్యవేక్షణకు ప్రోగ్రాం ఆఫీసర్లు

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పర్యవేక్షించేందుకు ప్రోగ్రాం ఆఫీసర్లుగా డాక్టర్ యుగంధర్, డాక్టర్ సుజాత, డాక్టర్ అనుపమజేమ్స్, డాక్టర్ చెన్నకేశవులు, డాక్టర్ నారాయణస్వామి, ఓబులు, ఉమాపతిలను నియమించారు. ఒక్కొక్కరు 3 నుంచి 5 క్యాంపులను పర్యవేక్షించేలా డీఎంహెచ్‌ఓ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రతిష్టాత్మకంగా నిర్వహించండి

అనంతపురం అర్బన్: 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కలెక్టర్ గౌతమి అధికారులను ఆదేశించారు. జిల్లాలో తొలిరోజు శనివారం గ్రామీణ ప్రాంతాల్లో 28 క్యాంపులు, అర్బన్ ప్రాంతాల్లో 6 క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వర్చువల్ విధానంలో సాగిన కార్యక్రమంలో అనంతపురం కలెక్టరేట్ ఉంచి కలెక్టర్‌తో పాటు డీఎంహెచ్‌ఓ భ్రమరాంబదేవి, డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, డీఐఓ యుగంధర్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కార్యక్రమ నిర్వహణపై కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించి తగిన సూచనలిచ్చారు.

సర్వం సిద్ధం



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సర్వం సిద్ధం చేశాం. పదిహేను రోజులుగా వివిధ ప్రాంతాల్లో సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి, అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించారు. వారందరినీ క్యాంపుల్లో మరోసారి స్పెషలిస్టు వైద్యులు పరిశీలించి సమస్య తీవ్రతను బట్టి జిల్లా ఆస్పత్రులు, సూపర్ స్పెషాలిటీ, నెట్‌వర్క్ ఆస్పత్రులకు పంపి మెరుగైన వైద్య సేవలందించేలా చర్యలు తీసుకుంటారు. అనారోగ్య సమస్యలతో బాధపడేవారందరూ క్యాంపులకు తప్పక హాజరుకావాలి.

– ఇ.భ్రమరాంబదేవి, డీఎంహెచ్‌ఓ

రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి



మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని కలెక్టర్ గౌతమి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ మాట్లాడుతూ వచ్చే మూడు నెలల్లో రోడ్డు ప్రమాదాలు తగ్గించడంపై పురోగతి సాధించేలా చర్యలు చేపడతామన్నారు. సమావేశంలో డీఎఫ్ఓ సందీప్ కృపాకర్, ఉప రవాణా కమిషనర్ వీర్రాజు, నగరపాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, సీపీఓ ప్రశాంత్ కుమార్, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ పాల్ రవికుమార్, ఆర్డీవో సురేష్ నాయుడు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు అతికనాజ్, రమణారెడ్డి, జె.శ్రీనివాసులు, నేషనల్ హైవే అధికారి భరత్ భూషణ్, డీఈఓ నాగరాజు, ఏపీఎస్ఆర్టీసీ అధికారి రమేష్ బాబు, ఇతర అధికారులు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బీమాకు పంటల ఖరారు

అనంతపురం అగ్రికల్చర్: వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద పంటలు ఖరారు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం జీఓ విడుదల చేసింది. ప్రస్తుత 2023–ఖరీఫ్‌కు జిల్లాలో వాతావరణ బీమా కింద వేరుశనగ, పత్తి, చీనీ, దానిమ్మ, టమాట పంటలకు వర్తింపజేశారు. ఫసల్ బీమా కింద కంది, వరి, జొన్న, మొక్కజొన్న, ఆముదం, ఎండుమిరప పంటలను గుర్తించారు. మొత్తంగా 11 పంటలకు బీమా వర్తింపజేశారు.

న్యూస్‌రీల్

తుంగభద్రలో తగ్గిన నీటి నిల్వ



బొమ్మనహాళ్: తుంగభద్ర జలాశయంలో శుక్రవారం నీటి నిల్వ 57.252 టీఎంసీలకు తగ్గింది. నెల రోజుల క్రితం 79 టీఎంసీల నీరు ఉండేది. జలాశయం ఎగువ భాగంలో వర్షాలు తగ్గడంతో నీటి చేరిక తగ్గిపోయింది. కాలువలకు నీటిని వదులుతుండడంతో జలాశయంలో మూడు రోజులకు 2 టీఎంసీల చొప్పున నీరు ఖాళీ అవుతోంది. డ్యాంలో శుక్రవారం ఇన్‌ఫ్లో 1,307 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 9,583 క్యూసెక్కులుగా నమోదైంది. ఆంధ్రా సరిహద్దులో (105వ కిలోమీటర్ వద్ద) 1,520 క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. గతేడాది ఇదే సమయానికి 1633 అడుగులతో 105.788 టీఎంసీల నీరు నిల్వతో 12,427 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, 11,813 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉండేది.

25 మండలాల్లో వర్షం



అనంతపురం అగ్రికల్చర్: జిల్లా వ్యాప్తంగా వర్షాలు కొనసాగుతున్నాయి. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు 25 మండలాల పరిధిలో 18.6 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. శింగనమల 60 మి.మీ, కూడేరు 57.6, గార్లదిన్నె 55.4, ఆత్మకూరు 51.2 మి.మీ భారీ వర్షం కురిసింది. పామిడి 45.8 మి.మీ, కణేకల్లు 38, బుక్కరాయసముద్రం 37.4, బెళుగుప్ప 35.4, అనంతపురం 32, యాడికి 30.4, బొమ్మనహాళ్ 20, కంబదూరు 18.2, కళ్యాణదుర్గం 15.6, పెద్దపప్పూరు 15.2, గుత్తి 12.4 మి.మీ నమోదు కాగా మిగతా మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. సెప్టెంబర్ సాధారణ వర్షపాతం 110.9 మి.మీ కాగా 113.3 మి.మీ నమోదైంది. వారం రోజులుగా పడుతున్న వర్షాలతో వేరుశనగ, కంది, ఆముదం, పత్తి, మొక్కజొన్న తదితర ఖరీఫ్ పంటలు తేరుకోగా.. ఇపుడు రబీలో ప్రధానపంట పప్పుశనగ ముందస్తు సాగుకు ఊరటనిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

మరో రెండు రోజులు వర్షాలు

బుక్కరాయసముద్రం: జిల్లాలో రానున్న రెండు రోజులు తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు రేకులకుంటలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సహదేవరెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త అశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అండర్-19 క్రికెట్ జట్టులో 'వీరా'కు చోటు



కోగటం హనీష్ వీరారెడ్డి

అనంతపురం: చండీగఢ్‌లో అక్టోబర్ 12 నుంచి జరగనున్న బీసీసీఐ అండర్–19 వినూ మన్కడ్ ట్రోఫీలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు కోగటం హనీష్ వీరారెడ్డి ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ మేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఓ ప్రకటనలో పేర్కొంది. అనంతపురం నగరానికి చెందిన వీరారెడ్డి ఎడమ చేతి ఓపెనింగ్ బ్యాటర్. ఇటీవల కాలంలో అత్యుత్తమమైన ఆట తీరును ప్రదర్శించాడు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్–2లో మొత్తం 236 పరుగులు చేసి అత్యంత విలువైన ఆటగాడిగా గుర్తింపు దక్కించుకున్నాడు. అండర్–19 ఇంటర్ జోనల్ మ్యాచ్‌ల్లో సెంచరీ సాధించాడు. కేహెచ్ వీరారెడ్డి తన కోచ్ అయిన టీవీ చంద్రమోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో క్రికెట్ మెలకువలు నేర్చుకున్నాడు.

ట్రాక్టర్ నగర్‌లో 'క్లాస్ అకాడమీ' స్థాపన

గార్లదిన్నె: మండల పరిధిలోని దక్షిణ వ్యవసాయ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ, పరీక్షణ సంస్థ (ట్రాక్టర్ నగర్) శిక్షణ విభాగం ఆధునీకరణలో భాగంగా వరికోత యంత్రాలు, వరి నాటే యంత్రాలను తయారు చేసే ప్రముఖ 'క్లాస్ అకాడమీ'ని స్థాపించనున్నారు. ఈ మేరకు ఒప్పందం కుదిరినట్లు ట్రాక్టర్ నగర్ డైరెక్టర్ డాక్టర్ బాలాజీ మురారీ నాందెడే పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఒప్పందం ప్రకారం 'క్లాస్ అకాడమీ' వారు ట్రాక్టర్ నగర్‌లో యంత్రాలను ఉంచి వాటిపై రైతులకు, టెక్నికల్ విద్యార్థులకు, కంపెనీ ఇంజినీర్లకు శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో ట్రాక్టర్ నగర్ సీనియర్ అగ్రికల్చరల్ ఇంజినీర్ కమలాబాయి, అగ్రికల్చరల్ ఇంజినీర్ నితీష్ వర్మ, సాంకేతిక నిపుణులు భాస్కర్, క్లాస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ మృత్యుంజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్



దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

- 30 ద్విచక్రవాహనాల స్వాధీనం

అనంతపురం క్రైం: ఒకే కంపెనీకి చెందిన ద్విచక్రవాహనాలను అపహరించే ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను అనంతపురం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వీరి నుంచి ఒకే కంపెనీకి చెందిన 30 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మీడియాకు వెల్లడించారు. గార్లదిన్నె మండలం సంజీవపురానికి చెందిన శంకరసాయికుమార్, ఓబన్న, పామిడి మండల కేంద్రంలో నివాసముంటున్న షేక్ మదార్‌వలి కూలీలు. ఈ ముగ్గురూ చెడు వ్యసనాలకు బానిసయ్యారు. వ్యసనాలు తీర్చుకోవడానికి కూలి డబ్బు చాలకపోవడంతో ద్విచక్రవాహనాల చోరీని ఎంచుకున్నారు.

ఒకే కంపెనీ వాహనాలే టార్గెట్..

ముఠాగా ఏర్పడిన శంకరసాయికుమార్, ఓబన్న, మదార్‌వలి ఒకే కంపెనీకి చెందిన ద్విచక్రవాహనాలనే టార్గెట్ చేయాలని నిర్ణయించారు. ద్విచక్రవాహనాల గురించి బాగా అనుభవం ఉన్న మదార్‌వలి ఇందులో కీలకంగా వ్యవహరించారు. ఒకే కంపెనీ చెందిన తాళం చెవితో అదే మోడళ్ల బైక్‌లను సులభంగా స్టార్ట్ చేయవచ్చని.. అదే ఫార్ములాతో ముగ్గురూ కలిసి అనంతపురం జిల్లాతో పాటు కర్ణాటకలోని బెంగళూరు, బళ్లారి, సిరిగుప్ప, కర్నూలు, బనగానపల్లి, డోన్, నంద్యాల, ఎస్ఎస్‌గేటు, శింగనమల, తాడిపత్రి ప్రాంతాల్లో ఆర్టీసీ బస్టాండ్, ఇళ్ల ముందు పార్కింగ్ చేసిన వాహనాలను అపహరించారు. దొంగిలించిన వాహనాలను అనంతపురం శివారు 44వ జాతీయ రహదారి నేషనల్‌పార్కు సమీపంలో ఉన్న పాడుబడిన షెడ్డులో దాచారు.

ఎస్పీ ఆదేశాలతో ముఠా కదలికలపై నిఘా..

అనంతపురం నగరంలో కొంతకాలంగా ద్విచక్రవాహనాల చోరీకి గురవడాన్ని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సీరియస్‌గా తీసుకున్నారు. దొంగలను గుర్తించాలని ఆదేశాలు జారీ చేయడంతో పోలీసులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఏడాది కాలంగా కొంత మంది యువకులు పాడుబడ్డ గోదాములో చాలా దిచక్ర వాహనాలను ఉంచినట్లు సమాచారం అందింది. శుక్రవారం డీఎస్పీలు వై. శివారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, త్రీటౌన్‌సీఐ ధరణీకిషోర్, సీసీఎస్ సీఐ జీటీ నాయుడు, ఎస్ఐలు నబీరసూల్, నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, శ్రీనివాసులు, తిరుమలేష్, శ్రీధర్‌ఫణి, సిబ్బంది ప్రభు, ఆనంద్, శ్రీనివాసులు, రమణ, స్వరూప్, ప్రవీణ్‌లు దాడి చేసి గోదాములో ఉంచిన రూ.18.60 లక్షలు విలువ చేసే 30 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. బైక్ దొంగలు శంకరసాయికుమార్, ఓబన్న, మదార్‌వలిని అరెస్ట్ చేశారు. ఈ ముఠాను పట్టుకోవడంలో నైపుణ్యం ప్రదర్శించిన పోలీసు అధికారులతో పాటు సిబ్బందిపై ఎస్పీ ప్రశంసలు కురిపించారు.

వాహనదారులూ తస్మాత్ జాగ్రత్త!

వాహనదారులు తమ ద్విచక్రవాహనాలకు పటిష్టమైన లాక్‌సిస్టం ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ అన్బురాజన్ సూచించారు. ఇళ్ల ముందు పార్కింగ్ చేసుకునే వారు కూడా ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని వాహనాలను భద్రపరుచుకోవాలన్నారు.

సంక్షేమ రారాజు జగన్


- జిల్లాలో 8,806 మంది డ్రైవర్లకు 'వాహన మిత్ర' సాయం
- మంత్రి ఉషశ్రీచరణ్



వాహన మిత్ర మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్, కలెక్టర్ గౌతమి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం తదితరులు

అనంతపురం సెంట్రల్: అన్ని వర్గాల ప్రజల కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్న 'సంక్షేమ రారాజు' సీఎం వైఎస్ జగన్ అని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషశ్రీచరణ్ కొనియాడారు. ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీకాబ్, ఎండీయూ వాహన డ్రైవర్లకు వరుసగా ఐదో ఏడాదీ 'వైఎస్సార్ వాహనమిత్ర' సాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం విజయవాడ విద్యాధరపురంలో ఏర్పాటు చేసిన బహిరంగసభ నుంచి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్ నుంచి మంత్రితో పాటు కలెక్టర్ గౌతమి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం తదితరులు పాల్గొన్నారు. మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ వాహన మిత్ర పథకం కింద జిల్లాలో 8,806 మందికి రూ.10వేల చొప్పున రూ.8.80 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. దేశంలో ఎక్కడా ఆటో, మ్యాక్సీకాబ్, ట్యాక్సీ, ఎండీయూ వాహన డ్రైవర్లను ఆదుకుంటున్న దాఖలాలు లేవని, జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీలో డ్రైవర్లను 'వాహన మిత్ర' ద్వారా ఆదుకున్నారని అన్నారు. ఆటో డ్రైవర్లుగా మహిళలు కూడా రాణిస్తుండం చాలా సంతోషంగా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వం సహకారంతో మహిళా సాధికారత సాధ్యమవుతోందన్నారు. కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ ఆటో, మ్యాక్సీక్యాబ్, ట్యాక్సీల మరమ్మతులు, ఇన్సూరెన్స్ తదితర వాటి కోసం సీఎం జగన్ ఏటా రూ.10వేల ఆర్థికసాయం అందిస్తున్నారన్నారు. ఈ సొమ్మును సద్వినియోగం చేసుకుని వాహనాలను కండీషన్‌లో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం 'వైఎస్సార్ వాహన మిత్ర' మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, సీడబ్లూసీ చైర్‌పర్సన్ రామలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, ఉప రవాణా కమిషనర్ వీర్రాజు, ఆర్టీఓ సురేష్‌నాయుడు, ఎంవీఐలు అతికనాజ్, సునీత, రమణారెడ్డి, శ్రీనివాసులు, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్ పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉంటాం



దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో వైఎస్సార్ వాహన మిత్ర పథకాన్ని అమలు చేస్తున్నారు. ఏటా రూ.10 వేల సాయాన్ని ప్రతి ఆటో, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్‌లు అందుకుంటున్నారు. ఈ మొత్తం ఎంతో ఉపయోగపడుతోంది. మమ్మల్ని గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటాం.

– కల్లమడి రామాంజనరెడ్డి, మ్యాక్సీక్యాబ్ డ్రైవర్


సీఎంకు కృతజ్ఞతలు



వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా ఏటా రూ.10 వేల సాయం అందుకుంటున్నాం. గతంలో ఏ ప్రభుత్వం కూడా డ్రైవర్లను ఆదుకున్న దాఖలాలు లేవు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మాకంటూ ప్రత్యేకంగా ఓ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారు. ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా.

– హస్మద్ బీ, ఆటో డ్రైవర్

అర్హులందరికీ 'వాహన మిత్ర' సాయం



జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ వాహన మిత్ర సాయం అందజేస్తున్నాం. గతేడాది కన్నా ఈ ఏడాది ఎక్కువ మందికి అందించాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమ చేశారు. ఈ డబ్బును వాహనాల ఇన్సూరెన్స్‌లు, రిపేరీలకు వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలి.

– వీర్రాజు, ఉప రవాణా కమిషనర్

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుల నియామకం



అనంతపురం కార్పొరేషన్: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్‌సీపీ బలోపేతానికి అధిష్టానం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల, పట్టణ అధ్యక్షులను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

రాయదుర్గం నియోజకవర్గం : రేణుమాకినపల్లి రామాంజినేయులు (బొమ్మనహాళ్ మండలం), వన్నూరుస్వామి (డి.హీరేహాళ్), చిక్కన్న (కణేకల్లు), లక్ష్మీకాంత్‌రెడ్డి (గుమ్మఘట్ట), మల్లికార్జున (రాయదుర్గం), అరవ శివప్ప (రాయదుర్గం మున్సిపాల్టీ).

ఉరవకొండ నియోజకవర్గం : ఏసీ ఎర్రిస్వామి (ఉరవకొండ టౌన్), బోయ సుంకన్న (రూరల్), మచ్చన్న (బెళుగుప్ప), బి.రామచంద్రారెడ్డి (కూడేరు), సోమశేఖర్‌రెడ్డి (వజ్రకరూరు), బోయ బసన్న (విడపనకల్లు).

గుంతకల్లు నియోజకవర్గం : గోవర్ధన్‌రెడ్డి (గుత్తి మండల అధ్యక్షుడు), డి.హుస్సేన్ పీరా (గుత్తి మున్సిపాలిటీ), మోహన్‌రావు (గుంతకల్లు రూరల్), అహ్మద్ బాషా (గుంతకల్లు క్లస్టర్–1), బోయ సుంకప్ప (గుంతకల్లు క్లస్టర్–2), పాల్యం నారాయణరెడ్డి (పామిడి), జీఎస్ హేమకుమార్ (పామిడి-ఎన్పీ).

తాడిపత్రి నియోజకవర్గం : అమర్‌నాథ్‌రెడ్డి (పెద్దపప్పూరు), శరభారెడ్డి (పెద్దవడుగూరు), నాగేశ్వర్‌రెడ్డి (తాడిపత్రి రూరల్), ఎస్.జావీద్ ఖాద్రీ (తాడిపత్రి క్లస్టర్–1), రామ్మోహన్‌రెడ్డి (తాడిపత్రి, క్లస్టర్–2), బొంబాయి రమేష్ నాయుడు (యాడికి).

శింగనమల నియోజకవర్గం : బోయ నరేష్ (బుక్కరాయసముద్రం), నరేంద్రనాథ్‌రెడ్డి (గార్లదిన్నె), రఘునాథరెడ్డి (నార్పల), నాగేశ్వరరావు (పుట్లూరు), పట్నం నగేష్ (శింగనమల), వెంకటేశ్ నాయుడు (యల్లనూరు),

అనంతపురం అర్బన్ నియోజకవర్గం.. : పీవీ రమణారెడ్డి (అనంతపురం క్లస్టర్–1) : 1,3,4,5,6,7, 13, 14, 17, 18, 19, 27, 28, 29, 48, 49, 50 డివిజన్లు.

- కొండ్రెడ్డి ఓబిరెడ్డి (అనంతపురం క్లస్టర్–2) : 15, 23, 24, 25, 26, 30, 31, 32, 33, 39 డివిజన్లు.
- కేశ మధుసూదన్ గౌడ్ (అనంతపురం క్లస్టర్–3) : 16, 34, 35, 36, 37, 38, 40, 41, 42, 43, 44, 45, 46, 47 డివిజన్లు.
- తిరువీధుల జగదీష్ (అనంతపురం క్లస్టర్–4) : 2, 8, 9, 10, 11, 12, 20, 21, 22 డివిజన్లు.
- దూదేకుల హుస్సేన్ (అనంతపురం క్లస్టర్–5): ఎ.నారాయణపురం, రుద్రంపేట, రాజీవ్ కాలనీ, అనంతపురం రూరల్.

కళ్యాణదుర్గం నియోజకవర్గం: బసవరాజు (బ్రహ్మసముద్రం), సర్వోత్తమ (కళ్యాణదుర్గం), బాలరాజు యాదవ్ (కళ్యాణదుర్గం మున్సిపాలిటీ), గోపారం శ్రీనివాసులు (కంబదూరు), సత్యనారాయణ (కుందుర్పి), కె.శివన్న యాదవ్ (శెట్టూరు)

రాప్తాడు నియోజకవర్గం: ధనుంజయ యాదవ్ (అనంతపురం రూరల్), పూజారి లక్ష్మీనరసింహ (ఆత్మకూరు), చంద్రశేఖర్ (రాప్తాడు), అమర్‌నాథ్‌రెడ్డి (కనగానపల్లి), కద్రా హనుమంతరెడ్డి (రామగిరి), గంగిరెడ్డి నర్సిరెడ్డి (చెన్నేకొత్తపల్లి).

సమష్టి కృషితో శాంతిభద్రతల పరిరక్షణ



నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్, చిత్రంలో ఏఎస్పీలు విజయభాస్కర్‌రెడ్డి, హనుమంతు

అనంతపురం క్రైం: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సమష్టిగా పనిచేయాలని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. అంకిత భావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంచే ప్రతి పనికీ తాను అండగా ఉంటానన్నారు. గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా దోషులకు శిక్షలు పడేలా, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలుండాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత, సమస్యాత్మక ప్రాంతాల్లో చిన్న సమస్యలు సైతం తలెత్తకుండా పని చేద్దామన్నారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పెంచాలన్నారు. బీట్స్ రీఆర్గనైజ్ చేయాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. పొరుగు రాష్ట్రం నుంచి వచ్చే పెట్రోలు అమ్మకాలను అరికట్టాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్‌లను ఎప్పటికప్పుడు కట్టడి చేయాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను, బాధలను చులకనగా చూడొద్దని ఎస్పీ హెచ్చరించారు. సమస్యను అర్థం చేసుకుని పరిష్కారం చూపించాలన్నారు. 'స్పందన' అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయబాస్కరరెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు, డీఎస్పీలు ఆంథోనప్ప, శ్రీనివాసులు, గంగయ్య, యు.నరసింగప్ప, జి.ప్రసాద్‌రెడ్డి, బి.వి.శివారెడ్డి, జిల్లా పోలీసు పరిపాలనాధికారి శంకర్, సూపరిండెంటెంట్ శ్రీనివాసులు, సీసీ అంజనేయప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా నా మట్టి-నా దేశం

రాప్తాడురూరల్: అమర వీరులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పౌరులను గౌరవించుకునేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టిన మేరా 'మాటీ-మేరా దేశ్' (నామట్టి-నాదేశం) కార్యక్రమం శుక్రవారం జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ఉత్సాహంగా జరిగింది. చిన్నారులు వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఆయా స్కూళ్లలో మట్టిని సేకరించి కలశాల్లో నింపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ 'మేరా మాటీ- మేరా దేశ్' కార్యక్రమాన్ని నిర్వహించడంతో జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

హోరాహోరీగా ఫుట్‌బాల్ మ్యాచ్‌లు



తలపడుతున్న ఢిల్లీ-డెహ్రాడూన్ జట్లు

అనంతపురం: ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్ జూనియర్ బాయ్స్ నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్-2023 పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. శుక్రవారం జరిగిన మ్యాచుల వివరాలు. ఛండీఘడ్- రాజస్థాన్ రాష్ట్రాల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఛండీఘడ్ 7, రాజస్థాన్ 2 గోల్స్ సాధించడంతో ఛండీఘడ్ విజయం సాధించింది. ఢిల్లీ- దాద్రా నగర్‌హవేలీ , డామన్, డయ్యూ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 16 గోల్స్ సాధించి ఘన విజయం సాధించింది. జమ్మూకశ్మీర్- తెలంగాణ రాష్ట్రాల మధ్య జరిగిన మ్యాచ్‌లో జమ్మూ కాశ్మీర్ మూడు గోల్స్ సాధించింది. తెలంగాణ ఒక గోల్స్ కూడా సాధించకపోవడంతో జమ్మూకాశ్మీర్ విజయం సాధించింది. మధ్యప్రదేశ్- పాండిచ్చేరి మధ్య జరిగిన మ్యాచ్‌ల్లో మధ్యప్రదేశ్ 7 గోల్స్ చేయగా, పాండిచ్చేరి ఒక గోల్ కూడా చేయలేదు. మధ్యప్రదేశ్ ఏకపక్షంగా విజయాన్ని కైవసం చేసుకుంది.

'అనంత' బంగారం

- అంతర్జాతీయ క్రికెటర్‌గా రాణిస్తున్న బారెడ్డి అనూష
- ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన టీమిండియాలో సభ్యురాలు
- ఈ ఘనత దక్కించుకున్న తొలి జిల్లా క్రికెటర్



తల్లిదండ్రులు, సోదరుడితో అనూష



ఆసియా క్రీడల్లో స్వర్ణపతకం సాధించిన టీమిండియా క్రికెటర్లు..చిత్రంలో అనూష

సాక్షి, అనంతపురం డెస్క్: క్రికెట్‌లో ఉన్నత స్థాయికి ఎదగడమంటే ఆషామాషీ కాదు. ఎంతో నైపుణ్యంతో పాటు నిలకడగా రాణించాలి. అప్పుడు మాత్రమే అవకాశాలు అందివస్తాయి. మరీ ముఖ్యంగా మహిళలు ఈ క్రీడలో రాణించాలంటే ఎన్నో సవాళ్లను అధిగమించాలి. అయితే..అన్నింటినీ అధిగమించి అంతర్జాతీయ క్రికెటర్‌గా సత్తా చాటుతోంది బారెడ్డి అనూష. ప్రస్తుతం చైనాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో స్వర్ణపతకం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టులో అనూష కూడా సభ్యురాలు కావడం విశేషం.

పల్లెటూరి నుంచి...

అనూష స్వగ్రామం నార్పల మండలం బండ్లపల్లి. తల్లిదండ్రులు లక్ష్మీదేవి, మల్లిరెడ్డి. వీరిది సాధారణ రైతు కుటుంబం. రెక్కల కష్టాన్నే నమ్ముకున్న వారు. అయినప్పటికీ కుమార్తె ఆకాంక్షను కాదనలేదు. సాధారణంగా ఆడపిల్లలు క్రికెట్ ఆడతామంటే తల్లిదండ్రులు అంగీకరించరు. అది కూడా గ్రామాల్లో అయితే 'మగపిల్లల్లా ఏమిటీ ఆటలు' అంటూ అభ్యంతరం చెబుతారు. కానీ అనూష తల్లిదండ్రులు వెన్ను తట్టి ప్రోత్సహించారు. తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహంతో ఆమె కూడా పట్టుదలతో రాణించి ఉన్నతస్థాయికి చేరింది.

మలుపు తిప్పిన 'స్పిన్'

అనూష కెరీర్ ప్రారంభంలో ఎడమ చేతి మీడియం పేస్ బౌలింగ్ చేసేది. బంతిని కూడా బాగా స్వింగ్ చేసేది. కానీ పేస్‌బౌలర్‌గా రాణించాలంటే మంచి ఎత్తు అవసరం. అనూషకు అందుకు తగ్గ ఎత్తు లేకపోవడంతో 2018-19 సీజన్‌లో ఆమె బౌలింగ్ శైలిని మార్చేందుకు కోచ్ నిర్ణయం తీసుకున్నారు. ఎడమచేతి వాటం స్పిన్నర్‌గా మార్పు చేశారు. ఆ సమయంలో ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు కూడా ఎడమచేతి వాటం స్పిన్నర్ అవసరం ఉండడం, అందుకు తగ్గట్టుగానే అనూష రాణించడంతో ఆమె కెరీర్‌నే మలుపు తిప్పింది. అనూష మంచి స్పిన్నర్ మాత్రమే కాదు..అద్భుతమైన ఫీల్డర్. అలాగే డెత్ ఓవర్లలో ధాటిగా బ్యాటింగ్ చేయగలదు. ఆల్‌రౌండ్ నైపుణ్యాలు ఉండడం టీమిండియాలో చోటు దక్కడానికి దోహదపడ్డాయి.

ఉమ్మడి జిల్లాలో తొలి ప్లేయర్

ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి క్రికెట్ (పురుషులు/మహిళలు)లో ఇదివరకు ఎవరూ అంతర్జాతీయస్థాయికి ఎదగలేదు. రాష్ట్ర, జోనల్ స్థాయికే పరిమితమయ్యారు. కానీ అనూష టీమిండియాలో చోటు సంపాదించి..జిల్లాలో తొలి అంతర్జాతీయ క్రికెటర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అలాగే రాయలసీమలో అంజలి శర్వాణి (ఆదోని, కర్నూలు జిల్లా) తర్వాత ఆ ఘనత సాధించిన రెండో ప్లేయర్ అనూష కావడం గమనార్హం.

ఆర్డీటీ సహకారం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనేకమంది క్రీడాకారులకు రూరల్ డెవలప్‌మెంటు ట్రస్టు (ఆర్డీటీ) అండగా నిలుస్తోంది. ఈ కోవలోనే అనూషకు కూడా అన్నివిధాలా సహాయ సహకారాలు అందించింది. క్రికెట్‌లో అనూష నైపుణ్యాన్ని గుర్తించిన ఆర్డీటీ తన అకాడమీలో చేర్చుకుని ప్రత్యేక శిక్షణ ఇప్పించింది. ఆంధ్ర క్రికెట్ జట్టు మొదలుకుని టీమిండియాలో చోటు సంపాదించే వరకు..ప్రతి దశలోనూ అండగా నిలిచింది.

అంతర్జాతీయ క్రికెట్ ఆడతానని అనుకోలేదు



అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడతానని ఎన్నడూ ఊహించలేదు. అంకితభావం, నిరంతర కృషితో అవకాశాలు దక్కాయి. అమ్మానాన్న వ్యవసాయంతో పాటు కూలి పనులకు వెళ్తూ నన్ను ఉన్నత స్థానంలో చూడాలని ఆశించారు. వారి ఆకాంక్షను నెరవేర్చడం ఎంతో సంతోషంగా ఉంది. ఆర్డీటీ, అనంతపురం, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్లు, మా పీఈటీ సార్.. ఇలా ఎందరో ప్రోత్సాహం, సహకారం వల్ల ఈ స్థాయికి రాగలిగాను. అందరికీ కృతజ్ఞతలు. ఆసియా క్రీడల్లో స్వర్ణపతకం సాధించిన టీమిండియాలో నేనూ ఉండడం అదృష్టంగా భావిస్తున్నాను. మరింతగా రాణించి దేశానికి, జిల్లాకు మంచి పేరు తెస్తాను.

–బి. అనూష, భారత క్రికెటర్

పారిశ్రామిక ప్రగతిపై ప్రత్యేక దృష్టి



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఎమ్.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా పారిశ్రామికవేత్తలను అన్నివిధాల ప్రోత్సహించాలని సూచించారు. కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. స్టాండప్ ఇండియా, పీఎంఈజీపీ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. సింగిల్ విండో పోర్టల్‌లో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో 50 దరఖాస్తులు రాగా 22 దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా ఆమోదించారని, మిగిలిన 28 దరఖాస్తులను గడువులోగా ఆమోదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సబ్సిడీ మంజూరుకు ఆమోదం

జిల్లాలో 2015-20 ఇండస్ట్రియల్ పాలసీ కింద నాలుగు యూనిట్లకు రూ.3.69 లక్షలు, 2020-23 పాలసీ కింద రెండు యూనిట్లకు రూ.1.03 లక్షలు సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. అలాగే జగనన్న బడుగు వికాసం కింద ఒక యూనిట్‌కు రూ.6.39 లక్షలు సబ్సిడీ మంజూరుకు ఆమోదించారు.

లక్ష్యాలను త్వరగా చేరుకోవాలి

పీఎంఈజీపీ 2023-23 ఆర్థిక సంవత్సరంలో 551 దరఖాస్తులను వివిధ బ్యాంకులకు పంపించారని కలెక్టర్ గౌతమి వెల్లడించారు. నిర్దేశించిన 245 యూనిట్లకుగానూ 130 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయని, మిగిలిన యూనిట్లు మంజూరు దశలో ఉన్నాయన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా చేరుకోవాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు.

పరిశ్రమలు నెలకొల్పేలా చూడాలి

రాప్తాడు ఇండస్ట్రియల్ పార్కులో స్థాపించే యూనిట్ల ప్రగతి నివేదికను ప్రతినెలా సమర్పించాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌ను ఆదేశించారు. ఈ పార్కులో స్థలం కేటాయించినప్పటికీ పరిశ్రమలు స్థాపించని వారి ప్లాట్లను రద్దు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఇక్కడ ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు అహుడా అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని అహుడా కార్యదర్శిని ఆదేశించారు. 74-ఉడేగోళంలోని టెక్స్‌టైల్ పార్కులో 55 ప్లాట్లకు గానూ ఎనిమిది యూనిట్లు మాత్రమే వచ్చాయని, మిగిలిన 47 ప్లాట్లలో పరిశ్రమలను స్థాపించేలా చర్యలు తీసుకోవాలని హ్యాండ్లూమ్స్‌శాఖ ఏడీని ఆదేశించారు.

ప్రణాళిక సిద్ధం చేయండి

ఇండస్ట్రియల్ పాలసీ 2023-27 కింద పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొత్త పాలసీ కింద వచ్చే రాయితీల గురించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కార్పొరేషన్ల ఈడీలను ఆదేశించారు.

'మత్తు'కు చెక్ పెట్టాలి

- అధికారులకు కలెక్టర్ గౌతమి ఆదేశం

అనంతపురం అర్బన్: యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఎన్సీఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, ఎన్‌సీఓఆర్‌డీ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాల నివారణపై కూడా సమావేశం జరిగింది. ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ యం.గౌతమి సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు ఎవరూ ఉపయోగించకుండా చూడాలన్నారు. ఎంఈఓలు పాఠశాలల తనిఖీకి వెళ్లినప్పుడు మత్తు పదార్థాలతో పాటు బాల్య వివాహాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల రవాణాపై నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో పలుచోట్ల బాల్య వివాహాలు రిపోర్ట్ అవుతున్నాయని, ప్రతి ఒక్క కేసును రెగ్యులర్‌గా ట్రాక్ చేయాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలను, సీడబ్ల్యూసీ వారిని సమన్వయం చేసుకొని బాల్య వివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యార్థుల కమిటీల ఏర్పాటు

ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల కమిటీలను ఏర్పాటు చేసి మహిళా పోలీసులను హెడ్‌గా పెట్టాలన్నారు. దీని ద్వారా ఈవ్‌టీజింగ్‌ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు తీసుకుంటే సమాచారం తెలుసుకోవచ్చన్నారు. మహిళా పోలీసులు వచ్చి విద్యార్థులతో మాట్లాడాలన్నారు.

మాబ్ ఆపరేషన్‌పై తర్ఫీదు



అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం క్రైం: జిల్లాలోని ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బందికి శుక్రవారం స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో మాబ్ ఆపరేషన్‌పై తర్ఫీదు ఇచ్చారు. అల్లరి మూకలు, ఆందోళనకారులు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎలా ఎదుర్కోవాలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సిబ్బందికి వివరించారు. ఇందులో భాగంగానే గాయపడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి? గాయపడితే ఎలా రక్షించుకోవాలో? ప్రాక్టీస్ చేసి చూపించారు. ఆందోళనకారులను, అల్లరి మూకలు పోగైనప్పుడు జనసమూహాన్ని చెదరగొట్టే విధానాలను వివరించారు. ఈ క్రమంలో సిబ్బంది గాయపడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి...గాయపడితే ఎలా రక్షించుకోవాలో ప్రాక్టీస్ చేయించి చూపించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పెద్దవడుగూరు: మండల పరిధిలోని గుత్తి అనంతపురం సమీపంలో గేట్స్ కళాశాల వద్ద 44 జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంజనేయులు(60) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల వివరాలమేరకు... మృతుడు ఆంజనేయులు గుత్తి పట్టణానికి చెందిన వాడు. తన స్నేహితుడు శ్రీనివాస ఆచారితో కలిసి అనంతపురం నుంచి గుత్తి వెళ్తుండగా మార్గ మధ్యంలో గేట్స్ కళాశాల వద్ద కుక్క బైక్‌కు అడ్డురావడంతో దాన్ని తప్పించబోయి ముందు వైపు వెళ్తున్న కారును ఢీ కొంది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ ఆంజనేయులు మృతి చెందారని ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

టీడీపీ నాయకుల బరితెగింపు



గాయపడిన కొండారెడ్డి, రత్నమ్మ

పుట్లూరు: అనంతపురం జిల్లా పుట్లూరు మండలం తక్కళ్లపల్లిలో టీడీపీ నాయకులు బరి తెగించారు. పొలం వద్ద చిన్నపాటి గట్టు విషయంలో దూషిస్తూ శుక్రవారం వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల ఇంట్లోకి చొరబడి దాడి చేశారు. టీడీపీ నాయకులు సాంబశివారెడ్డితో పాటు మరికొందరు కలిసి చేసిన ఈ దాడిలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులైన కొండారెడ్డి, రత్నమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానికులు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు అనంతపురం సర్వజనాస్పత్రికి రెఫర్ చేశారు. ఘర్షణలకు దిగరాదని, సమస్యలు ఉంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని పోలీసులు పదే పదే గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నా ఇంట్లోకి చొరబడి దాడి చేయడం టీడీపీ నాయకుల బరి తెగింపునకు నిదర్శనమని గ్రామస్తులు అంటున్నారు. ఇదిలావుండగా.. గాయపడిన వైఎస్సార్‌సీపీ మద్దతుదారులతో పాటు టీడీపీ మద్దతుదారులు కూడా తమకు గాయాలైనట్లు ఆసుపత్రిలో చేరడం గమనార్హం. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

ఆత్మకూరు: కడుపునొప్పి తాళలేక ఓ వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్న ఘటన మండలంలోని తలుపూరులో శుక్రవారం చోటుచేసుకొంది. ఆత్మకూరు ఎస్‌ఐ జనార్దన్ వివరాల మేరకు... తలుపూరు గ్రామానికి చెందిన గోవిందు, వరలక్ష్మి (41) దంపతులు వ్యవసాయంతో పాటు గొర్రెలు మేపుతూ జీవనం సాగించేవారు. అయితే వరలక్ష్మి గత కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. పలు ఆస్పత్రులల్లో చికిత్స పొందినా ఫలితం లేకపోయింది. దీంతో మనస్తాపం చెందిన వరలక్ష్మి వారి పొలం దగ్గరే చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

జేఎన్‌టీయూ(ఏ)కు అరుదైన గుర్తింపు

- ప్రపంచస్థాయి ర్యాంకింగ్‌లో చోటు



జేఎన్‌టీయూ అనంతపురం పాలకభవనం

అనంతపురం: ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకింగ్-2024లో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం- అనంతపురం (జేఎన్‌టీయూ (ఏ))కు చోటు దక్కింది. లండన్‌లోని టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ గురువారం ప్రపంచ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2024ను ప్రకటించింది. భారతదేశంలో 91 సంస్థలు ర్యాంకులు దక్కించుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఏడు యూనివర్సిటీలకు ర్యాంకులు రాగా అందులో జేఎన్‌టీయూ(ఏ) ముందుస్థానంలో ఉంది. అంతర్జాతీయ స్థాయిలో 801-1000 ర్యాంకు, జాతీయస్థాయిలో 34వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో తొలి ర్యాంకు సాధించింది.

ఇదీ ర్యాంకులకు కొలమానం..

టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ యూనివర్సిటీల ర్యాంకును ప్రకటించేందుకు 134 సైటేషన్లు, 1.65 కోట్ల రీసెర్చ్ పబ్లికేషన్లను పరిశీలించింది. అంతర్జాతీయంగా 2,673 విద్యా సంస్థల్లో 86,402 మంది పరిశోధన విద్యార్థులకు సంబంధించిన రీసెర్చ్ పబ్లికేషన్లు పరిశీలన చేశారు. ఇందులో జేఎన్‌టీయూ (ఏ)కు బోధనా నైపుణ్యంలో 28.9 పాయింట్లు, పరిశోధనలో 14.1 పాయింట్లు, పరిశోధన నాణ్యతలో 60.7 పాయింట్లు, పరిశ్రమల్లో ఉపాధికి సంబంధించి 17.5 పాయింట్లు, అంతర్జాతీయ అవుట్‌లుక్‌లో 19.6 పాయింట్లు దక్కాయి. ఫుల్‌టైం ఈక్వెలెంట్ స్టూడెంట్స్(ఎఫ్‌టీఈ), విద్యార్థి-అధ్యాపకుల నిష్పత్తి, పురుష-మహిళా విద్యార్థుల నిష్పత్తి ఆధారంగా ర్యాంకులు ప్రకటించారు. జేఎన్‌టీయూ అనంతపురంలో మొత్తం 6,175 మంది విద్యార్థులు రెగ్యులర్ కోర్సులు చదువుతుండగా, ప్రతి 18 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడు బోధిస్తున్నారు. 41 మంది అమ్మాయిలు, 59 మంది అబ్బాయిలు చదువుతున్నారు.

గర్వకారణం



జేఎన్‌టీయూ(ఏ)కు అంతర్జాతీయ స్థాయి ర్యాంకు రావడం గర్వకారణం. రాష్ట్రంలో ఈ ర్యాంకులు దక్కించుకున్న ఏడు విద్యా సంస్థల్లో జేఎన్‌టీయూ అనంతపురం తొలి స్థానంలో నిలవడం ఆనందంగా ఉంది. న్యాక్ గ్రేడింగ్‌కు వెళ్లాం. త్వరలోనే న్యాక్ గుర్తింపుకు సంబంధించిన పీర్ కమిటీ పర్యటించనుంది. న్యాక్‌లోనూ మంచి గ్రేడింగ్ వస్తుందన్న ఆశాభావంతో ఉన్నాం.

– జింకా రంగజనార్ధన, వీసీ, జేఎన్‌టీయూఏ

రేపటి నుంచి 'రబీ'

- వర్షాల నేపథ్యంలో సాగుకు నల్లరేగళ్లు సిద్ధం
- 40 శాతం రాయితీతో 27 వేల క్వింటాళ్ల విత్తన పప్పుశనగ పంపిణీ
- నీటి వసతి కింద 10 వేల క్వింటాళ్ల కేటాయింపు
- 75 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల సరఫరాకు ప్రణాళిక
- 1.20 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగవుతాయని అంచనా

సెప్టెంబర్ నెలాఖరుతో అంటే శనివారంతో ఖరీఫ్ సీజన్ ముగియనుంది. అక్టోబర్ ఒకటి (ఆదివారం) నుంచి రబీ ప్రారంభం కానుంది. నల్లరేగడి భూములు కలిగిన మండలాల్లో రబీ పంటల సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు. ఆర్‌బీకే వేదికగా రైతులకు విత్తనాలు, ఎరువులు, తదితరాలు అందించడానికి ఏపీ సీడ్స్, మార్క్‌ఫెడ్‌తో కలిసి వ్యవసాయశాఖ ఏర్పాట్లలో నిమగ్నమైంది.



జిల్లాకు చేరిన విత్తన పప్పుశెనగ

అనంతపురం అగ్రికల్చర్: జిల్లాలో ఖరీఫ్‌తో పాటు రబీకి ప్రాధాన్యత ఉంది. ఈసారి రబీ సాగు విస్తీర్ణం 1.20 లక్షల హెక్టార్లకు పైగా ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. అనంతపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, శింగనమల, రాయదుర్గం ప్రాంతాల్లో దాదాపు 25 మండలాల్లో ప్రధాన పంటగా పప్పుశనగ సాగు చేయనున్నారు. దీంతో విత్తన పప్పుశనగ 30 వేల క్వింటాళ్లు అవసరమని ప్రభుత్వానికి నివేదించారు. ఇక నీటి వసతి కింద సాగు చేసే రైతులకు 10 వేల క్వింటాళ్ల విత్తన వేరుశనగ అవసరమవుతుందని పేర్కొన్నారు. మొత్తం మీద ఈ రబీలో ప్రధానంగా 75 వేల హెక్టార్లలో పప్పుశనగ, 22 వేల హెక్టార్లలో వేరుశనగ, 8 వేల హెక్టార్లలో వరి, 2,600 హెక్టార్లలో జొన్న, 2 వేల హెక్టార్లలో మొక్కజొన్న, 500 హెక్టార్లలో రాగి, 1,000 హెక్టార్లలో ఉలవ, 250 హెక్టార్లలో పెసర, 200 హెక్టార్లలో అలసంద, 800 హెక్టార్లలో పొద్దుతిరుగుడు, 150 హెక్టార్లలో తెల్ల కుసుమ సాగులోకి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

సబ్సిడీ విత్తన పంపిణీకి చర్యలు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు ఈసారి విత్తన రాయితీని 40 శాతానికి పెంచింది. గరిష్ఠంగా 200 కిలోల విత్తనం ఇవ్వడానికి గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే 27,266 క్వింటాళ్ల విత్తన పప్పుశనగ పంపిణీకి అనుమతి ఇచ్చారు. 10 వేల క్వింటాళ్ల విత్తన వేరుశనగతో పాటు 75 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు పంపిణీ చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

'రబీ సాధారణ వర్షపాతం 139.3 మి.మీ

ఖరీఫ్‌లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నైరుతి రుతుపవనాల ప్రభావం ఉంటుంది. రబీకి సంబంధించి ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వర్షాలు నమోదవుతాయి. జిల్లాలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు సాధారణ వర్షపాతం 139.3 మి.మీగా గుర్తించారు. అందులో ప్రధానంగా అక్టోబర్‌లోనే అత్యధికంగా 100.9 మి.మీ ఉండగా.. నవంబర్‌లో 28.6 మి.మీ, డిసెంబర్‌లో 9.8 మి.మీగా సాధారణ వర్షపాతంగా లెక్కించారు. అక్టోబర్ 15 నాటికి నైరుతి రుతుపవనాలు వెనక్కి వెళ్లనుండగా... ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించనున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు పప్పుశనగ సాగుకు అనుకూలం. నవంబర్ నుంచి డిసెంబర్ 15 వరకు వేరుశనగ సాగుకు అనువైన సమయం. ఇటీవల వర్షాలు పడుతుండటంతో రబీ సాగుకు రైతులు సన్నద్ధమయ్యారు.

క్లుప్తంగా

మంత్రిని కలిసిన జిల్లా ఎస్పీ



మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పీ అన్బురాజన్

అనంతపురం టవర్‌క్లాక్: రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్‌ను ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో సమస్యలపై మంత్రితో చర్చించారు.

ఘనంగా మహాలయ పౌర్ణమి



బాబా మందిరంలో సత్యదేవుడి వ్రతం

అనంతపురం కల్చరల్: భాద్రపదమాసంలో వచ్చిన మహాలయ పౌర్ణమి వేడుకలు వాడ వాడలా ఘనంగా జరిగాయి. శుక్రవారం ఆల యాల్లో సామూహిక సత్యనారాయణస్వామి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. మూడో రోడ్డు షిర్డీసాయిబాబా మందిరం, మొదటిరోడ్డు కాశీ విశ్వేశ్వరాలయం, మారుతీనగర్‌లోని కోదండరా మాలయం తదితర చోట్ల భక్తులు బారులుదీరి, వ్రతాలు ఆచరించారు.

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వివరిస్తున్న దృశ్యం

ఆత్మకూరు: పంపనూరులో శనివారం నిర్వహిం చనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షర్మిల సూచించారు. శుక్రవారం ఇన్ చార్జ్ ఎంపీడీఓ శివప్రసాద్, ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆమె పంపనూరు, సింగంపల్లి, తండా గ్రామాల్లో పర్యటించారు. ఈఓఆర్డీ దామోద ర్‌రెడ్డి, డాక్టర్లు దయాకర్, సర్పంచ్ ఎర్రిస్వామి, స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్య రక్షణే 'జగనన్న ఆరోగ్య సురక్ష' లక్ష్యం

రాప్తాడు: ప్రజారోగ్య పరిరక్షణే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎంపీడీఓ సాల్మన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి 29 వతేదీ వరకు వలంటీర్లు, గృహసార థులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది మండ లంలో ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య వివరాలు తెలు సుకొని యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఆరోగ్య సమస్యలున్నవారికి ఈ నెల 30నుంచి వచ్చే నెల 17 వరకు మెడికల్ క్యాంపులు నిర్వ హించి, వారికి వైద్య సేవలు అందిస్తామన్నారు.

మెడికల్ క్యాంపులు జరిగే గ్రామాలు..: 30న బొ మ్మేపర్తి సచివాలయం పరిధిలో, 3న గాండ్లపర్తి, 4న గొందిరెడ్డిపల్లి, 5న హంపాపురం, 6న రాప్తా డు- 2, 7న మరూరు-2, 11న మరూరు-1, 12 న పాలచెర్ల-1, 13న పాలచెర్ల-2, 17న మ రూ రు-4, 19న మరూరు-3, 21న ఎం.బండమీద పల్లి గ్రామ సచివాలయ పరిధిలో జరుగుతాయి.

రక్తాదానం చేయండి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రాప్తాడు: ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి, ప్రాణాలు కాపాడాలని రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్ ప్రసాద్ విద్యార్థులకు పిలుపుని చ్చారు. శనివారం ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కళాశాల చైర్మన్ కృష్ణా రెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రా రెడ్డి, సీఈఓ ఆనంద్ కుమార్, ప్రిన్సిపాల్ టి.సూర్యశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్యం అవసరం

ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్యం అవస రమని ఆర్ లాజిక్ టెక్నాలజీస్ రీసోర్స్ పర్సన్ రాకేష్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఎస్వీఐటీలోకరస్పాండెంట్ వీబీఆర్ శర్మ అధ్యక్షతన ఈసీఈ విద్యార్థులకు పీసీబీ డిజైన్ ప్యాబ్రికేషన్ మీద వర్క్ షాపు నిర్వహిం చారు.ఈసీఈ విభాగపతి ఎస్వీవీ ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలకు దిగిన ముగ్గురిపై కేసు నమోదు

అనంతపురం క్రైం: న్యాయ వ్యవస్థ పట్ల అపన మ్మకం కలిగేలా, ప్రజాప్రతినిధులను, మహిళల్ని కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అనంత పోలీసులు చర్యలకు ఉప క్రమించారు. ఈ మేరకు అనంతపురం నగరంతో పాటు కూడేరు పోలీసు స్టేషన్‌లో శుక్రవారం మూడు కేసులు నమోదు చేశారు. అనంతపురం టూటౌన్ పోలీస్ స్టేషన్లో లోకేష్ అనే వ్యక్తిపై, కూడేరు పోలీస్ స్టేషన్లో జె.లక్ష్మినారాయణ, కె.చంద్రబాబుపై కేసులు నమోదు చేసినట్లు పోలీ సులు తెలిపారు.

కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



పాతూరులో సీడీ ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి



ప్రారంభమైన సీడీ ఆస్పత్రి భవనం

అనంతపురం మెడికల్: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. నాబార్డు నిధులు రూ.11.02 కోట్లతో ఏర్పాటు చేసిన పాతూరు చెస్ట్ డిసీజ్ (సీడీ) ఆస్పత్రి నూతన భవనాన్ని ఎంపీ, ఎమ్మెల్యే కలిసి రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఆస్పత్రిలోని లేబర్ డెలివరీ రూం, ఆపరేషన్ థియే టర్లు, ట్రియేజ్, స్కాన్ సెంటర్, తదితర గదులను జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసం తి సాహిత్య, తదితరులు ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ పేదలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందించేలా సీఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ఆస్పత్రులను బలోపేతం చేశారన్నారు. ప్రజలు ఇక్కడ అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో మొత్తం 10 పట్టణ ఆరోగ్య కేంద్రాలుంటే, అందులో ఆరు యూపీహెచ్‌సీ లకు నూతన భవనాలను ప్రభుత్వం మంజూరు చేసిం దన్నారు. ఒక్కో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని రూ.80 లక్షల నుంచి రూ.1.20 కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. నాలుగు నూతన భవనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నాడు–నేడు కింద బోధనాస్పత్రికి రూ.300 కోట్లు మంజూరైందని, తద్వారా సర్జికల్, ఎం సీహెచ్ బ్లాక్, పీజీ బాయ్స్, గరల్స్ హాస్టల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఓపీ వెయ్యికి చేరాలి:

ప్రస్తుతం 300 ఉన్న ఓపీని వెయ్యికి చేర్చేలా చర్యలు తీసుకోవాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, సీడీ ఆస్పత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ కృష్ణవేణి లను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశిం చారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, వృ ద్ధులు, మహిళలకు ఆస్పత్రిలో ఉన్న అన్ని రకాల సేవలు అందాలన్నారు. నలుగురు స్పెషలిస్టు వైద్యు లతో పాటు ఇతర విభాగాల వైద్యులు నిర్దేశిత సమయంలో అందుబాటులో ఉండి, ప్రజలకు సేవ లందించాలన్నారు. జెడ్పీచైర్‌పర్సన్ బోయ గిరి జమ్మ, మేయర్ వసీం మాట్లాడుతూ 60 పడకల సామర్థ్యంతో నూతన భవనాన్ని ఏర్పాటు చేశారని, ఈ సదుయాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, డీసీహెచ్ ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ మహబూబ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, కార్పొరేటర్లు ఎం.దేవి, వై.దేవి, సుమతి, చంద్రలేఖ, బాబా ఫకద్దీన్, కోఆప్షన్ సభ్యుడు షంషుద్దీన్, నాయకులు సాకే కుళ్లా యిస్వామి, గంగాధర్, తిరుపాల్ రెడ్డి, మార్కెట్ ఖాజా, మల్లికార్జున, సత్యనారాయణ రెడ్డి, వెంక టరామిరెడ్డి, నాగరాజు, నారాయణమ్మ, ముత్యాల్ రెడ్డి, లాలూ, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే విశ్వ



ఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

అనంతపురం క్రైం: జిల్లా ఎస్పీగా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన అన్బురాజన్‌ను ఉరవకొండ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఎస్పీకి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

నగరంలో పోలీసుల సోదాలు

అనంతపురం క్రైం: నగరంలోని జనశక్తినగర్, ఎంజీ కాలనీ, సోమనాథనగర్, తపోవనంతోపాటు మరి కొన్ని ప్రాంతాల్లో పోలీసులు సోదాలు చేశారు. పలు ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారితోపాటు గంజాయి విక్రేతలు, కొను గోలుదారులపై నిఘా పెట్టారు. ఇప్పటికే చాలా మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని రహ స్యంగా విచారిస్తున్నట్లు సమాచారం.

ఎంఎస్ స్వామినాథన్ మృతి తీరనిలోటు



ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు

అనంతపురం: ఎంఎస్ స్వామినాథన్ మృతి దేశా నికి, మానవాళికి, రైతన్నలకు తీరని లోటు అని న్యాయవాదులు అన్నారు. జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ , ఐలు జిల్లా కమిటీ సంయుక్తంగా ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.బార్ ప్రెసిడెంట్ విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ కేవలం భారతదేశంలోనే కాకుం డా, ప్రపంచ వ్యవసాయానికి దశా దిశను చూపిన మహోన్నతుడు అన్నారు. బార్ అసోసియేషన్ జన రల్ సెక్రటరీ వెంకట్రాముడు, సీనియర్ న్యాయవాది విట్టల్, పి. కృష్ణకుమార్, ఐలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరు యాదవ్, సతీష్, సూర్యచంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం టవర్‌క్లాక్: ఎంఎస్ స్వామినాథన్ మృతి ప్రపంచ వ్యవసాయ రంగానికి తీరని లోటని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు. ఎంఎస్ స్వామినాథన్ వ్యవసాయ రంగ గతిని మార్చారని, దేశంలో హరితవిప్లవానికి బాటలు వేశారని కొనియా డారు. కరువు పరిస్థితుల నుంచి దేశాన్ని గట్టెక్కించార న్నారు. గోధుమ, వరి వంగడాల అభివృద్ధితో వ్యవ సాయ రంగానికి ఎంతో మేలు చేశారన్నారు. మాతృ భూమి రుణం తీర్చుకోవడానికి డాక్టర్ వృత్తిని, ఐపీఎస్ హోదాను, సంపాదన కోసం చేసే ప్రొఫెసర్, శాస్త్రవేత్త ఉద్యోగాలను సైతం వదులుకొని చదువు నా కోసం కాదు, నా దేశం కోసం అని నినదించిన మహ నీయుడన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

'నాడు-నేడు' పనుల్లో వేగం పెరగాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి వి.నాగరాజు



వెబెక్స్‌లో మాట్లాడుతున్న డీఈఓ నాగరాజు

రాప్తాడురూరల్: ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'మన బడి' 'నాడు-నేడు' పనుల్లో మరింత వేగం పెం చాలని జిల్లా విద్యాశాఖ అధికారి వి.నాగరాజు ఆదే శించారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికా రులు, హెచ్‌ఎంలతో వెబెక్స్ నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ చాలా స్కూళ్లలో పనులు నెమ్మదిగా సాగుతున్నాయన్నారు. చివరిదశ పనులు ముం దుకు సాగడం లేదన్నారు. ఎలక్ట్రికల్ పరికరాలు అన్ని అందుబాటులో ఉన్నా ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారంటూ మండిపడ్డారు.హెచ్ఎంలు, ఎంఈఓలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశిం చారు. పూర్తయిన పనుల వివరాలను ఎప్పటి కప్పుడు సమగ్రశిక్ష కార్యాలయానికి పంపాలని ఆదే శించారు. సమావేశంలో సమగ్రశిక్ష ఏపీఓ నారాయ ణస్వామి పాల్గొన్నారు.

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ



ప్రిన్సిపాల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రొఫెసర్లు, అసోసియేషన్ ప్రొఫెసర్లు, తదితరులు

అనంతపురం మెడికల్: ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సి పాల్‌గా డాక్టర్ మాణిక్యరావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని గైనిక్ విభాగాధిపతిగా ఉన్న డాక్టర్ మాణిక్యరావుకు పదోన్నతిపై అనంతపురం వైద్య కళాశాల ప్రిన్సిపా ల్‌గా వచ్చారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా ఉన్న డాక్టర్ ఆరే పల్లి శ్రీదేవి నూతన ప్రిన్సిపాల్‌కు బాధ్యతలు అప్పగిం చారు. అనంతరం వివిధ విభాగాధిపతులు నూతన ప్రిన్సిపాల్‌కు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందిం చేందుకు సమష్టిగా పని చేయాలని ప్రొఫెసర్లను ప్రిన్సి పాల్ ఆదేశించారు. అనంతరం ఆయన ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కలెక్టర్ గౌతమిని మర్యాదపూర్వకంగా కలిశారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



డీడీకి వినతిపత్రం అందిస్తున్న పెన్షనర్ల సంఘం నాయకులు

అనంతపురం అర్బన్: సమస్యలు పరిష్కరించాలని ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరళ విజయకుమారికి పెన్షనర్ల సంఘం నాయకులు విన్నవించారు. డీడీని శనివారం ఖజానా శాఖ కార్యాలయంలోని ఆమె చాం బర్‌లో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెద్దన్న గౌడ్, జయరామప్ప, కార్యవర్గ సభ్యులు కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ జిల్లా పరిధిలోనే సమస్యలు పరిష్కారమయ్యేలా ఉన్నతాధికా రుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం ఉంచి స్పష్ట మైన సూచనలు, ఆదేశాలు వచ్చిన తరువాతే ఇన్‌కమ్ ట్యాక్స్ రికవరీ చేపట్టాన్నారు. పెన్షన్ సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, ప్రభాకర్, క్రిష్టప్ప, రాజు, అనం తయ్య, పాల్గొన్నారు.

అనువాదం.. ద్విభాషా నైపుణ్యం

అనంత రచయితలకు కేంద్ర సాహిత్య అకాడమీ గుర్తింపు



అనంత వాసి అనువాదం చేసిన పుస్తకాలు

సందర్భం | **నేడు అంతర్జాతీయ అనువాద దినోత్సవం**

అనంతపురం కల్చరల్: అనువాదం.. ఒక భావాన్ని ఒక భాష నుంచి మరో భాష (ద్విభాష) లోకి తెలియజెప్పడం.. ఇంగ్లిష్‌లో ట్రాన్స్‌లేషన్ అని చెప్పే అనువాదానికి కూడా ప్రత్యేక రోజును కేటా యించారు. సాహిత్యంలోని ఔన్నత్యాన్ని చాటడానికి అనువాద కవులు ఇతర భాషల్లోకి తెలుగు సాహిత్య పరిమళాలను వ్యాపింపజేసి, అనంత ఖ్యాతిని మరిం త ఇనుమడింపజేశారు. జిల్లాకు చెందిన అనువాద కవుల్లో జూటూరు షరీఫ్, పతికి రమేష్ నారాయణ, వైసీపీ వెంకటరెడ్డి, ఆచార్య శేషశాస్త్రి, జోస్యుల సదా నందశాస్త్రి, డాక్టర్ శివన్న, డాక్టర్ జాగర్లపూడి శ్యామ సుందరశాస్త్రి ప్రసిద్ధి చెందారు. భాషా నిపుణులను గౌరవిద్దాం..అన్ని భాషలను ఏకతాటిపైకి తెచ్చే అను వాదకుల నుంచి స్ఫూర్తి పొందుతాం.. అనే నినాదం తో ఏటా సెప్టెంబర్ 30న అంతర్జాతీయ అనువాద దినోత్సవంగా జరుపుకుంటున్నాం. బైబిల్ అనువాద కుడు సెయింట్ జెరోమ్ గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

ద్విభాషా కవి జూటూరు :

అనంత అనువాద కవుల్లో హిందీ పండితుడిగా పని చేస్తున్న డాక్టర్ జూటూరు షరీఫ్ ముందు వరుసలో ఉంటారు. నార్పల మండలానికి చెందిన ఆయన.. కేంద్ర సాహిత్య అకాడమీ వారు హిందీలోని 'బిల్లోం కి భారత్'ను అనువాదం చేసే అవకాశం ఆయనకి చ్చారు. 'బిల్లుల జానపద మహాభారతం' పేరుతో తెలుగులోకి అనువదించడమే కాకుండా దానితో పాటు కేంద్రసాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా పలువురు ప్రసిద్ధ కథకులు రచించిన 'భారతీయ కహానియా' పుస్తకంలోని కథలను షరీఫ్ 'భారతీయ బాలల' కథల పేరుతో అనువ దించారు. అలాగే కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి 'పాలి' గ్రంథాన్ని 'బలి' పేరుతోనూ, డాక్టర్ ఆశావాది రచించిన 'అంతరంగ తరంగాలు'ను 'అంతరంగ్ తరంగ్' పేరుతోనూ, మధుర కవి మల్లెల నరసింహ మూర్తి 'జలస్వప్నం' పుస్తకాన్ని 'జల్ స్వప్న్' గానూ , 15 భాషల్లో అను వాదమైన మరో సీనియర్ కవి కెరె జగదీష్ పుస్తకం 'రాత్రి సూర్యుడు'ను 'నిశీద్ కా సూర్య్' పేరుతో హిందీలోకి అనువాదం చేశారు. మహా త్మగాంధీ అనుచరుడు బతక్‌మియా అన్సారి స్వాతంత్రోద్యమ చరిత్రను నజీర్ అహ్మద్ రచిస్తే, దాన్ని కూడా జూటూరు షరీఫ్ హిందీలోకి 'గాంధీ కే ప్రాణ్ రక్షక్ బతక్‌మియా' పేరుతో అనువదించారు.

మరికొందరు అనువాదకులు..

జిల్లాకే చెందిన డాక్టర్ పతికి రమేష్ నారాయణ అనేక తెలుగు గ్రంథాలను ఇంగ్లిష్‌లోకి అను వదించారు. వాటితో పాటూ ఇంగ్లిష్ పుస్తకా లను తెలుగులోకి అనువాదం చేశారు. కదిరి ప్రాంతానికి చెందిన సీనియర్ కవి వైసీపీ వెం కటరెడ్డి కూడా పలు హిందీ, తెలుగు పుస్తకా లను అనువాదం చేసి, అనంత ప్రత్యేకతను చాటుకున్నారు. నగరానికి చెందిన ఆచార్య శేష శాస్త్రి, జోస్యుల సదానందశాస్త్రితో పాటు మడ కశిరకు చెందిన డాక్టర్ శివన్న కన్నడ నుంచి తెలుగులోకి అనువాదాలు చేశారు. డాక్టర్ జాగ ర్లపూడి శ్యామసుందరశాస్త్రి ఇంగ్లిష్ నుంచి తెలు గులోకి అనేక కవితలను అనువాదం చేశారు. భాషాపరమైన ఇబ్బందులు, సరిహద్దులను అధిగమించడం ద్వారా ప్రపంచ ప్రజల మధ్య మంచి కమ్యూనికేషన్, వృత్తి నైపుణ్యం, అవగా హనను పెంపొం దించడంలో భాషా అనువాదకులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. అనంత అనువాద రచనలకు కేంద్ర సాహిత్య అకాడమీ వారు కూడా ఫిదా అయ్యారు కాబట్టే.. ఇక్కడి రచయితల ప్రతిభను గుర్తించి, ఇతర భాషల్లోకి తర్జుమా చేయడానికి అవకాశం కల్పించారు. డాక్టర్ రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, పద్మశ్రీ ఆశావాది ప్రకాశరావు, మధురకవి మల్లెల నర సింహమూర్తి, దివంగత కవి కెరె జగదీష్ వంటి ప్రసిద్ధుల రచనలు తెలుగు భాషకే పరిమితమై పోకుండా దేశ స్థాయిలో గుర్తింపు పొందాయి.

అనువాదం అంత సులువు కాదు



నేను మూడు దశాబ్దాలకు పైగా సాహిత్య రంగం లో ఉన్నా. అనేక కథలు, కవితలు, చరిత్రకు సం బంధించిన పుస్తకాలు రాశా. కానీ అనువాదం చేయడం అంత సులభం కాదు. మాతృకలోని ఆత్మ చెడిపోకుండా నేటివిటీకి దగ్గరగా కథనం ఉండేలా రాయడం కత్తిమీద సామే. గొప్పవారి రచనలు మనవారి ముంగిటకు తెచ్చే సందర్భం ఎంతో ఆనందాన్నిస్తుంది. కేంద్ర సాహిత్య అకాడమీ వారు ప్రతిష్టాత్మక వ్యక్తు లకు ఇచ్చే గుర్తింపు నాకు రావడం అనంత సాహితీ లోకం ఇస్తున్న ప్రోత్సాహమే.

– డాక్టర్ జూటూరు షరీఫ్, ద్విభాషా కవి

సైబర్ సెక్యూరిటీపై అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి

రాప్తాడురూరల్: నగరంలోని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై విద్యా ర్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. సైబర్ సెక్యూరిటీ స్పెషలిస్ట్ తబిష్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుం డా అప్రమత్తంగా ఉండాలన్నా రు. సాంకేతికతతోనే సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ క్రైంలు జరు గుతున్న తీరు, అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థులకు తెలియ జేశారు. వివిధ అంశాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మధుసూదన్‌రెడ్డి వివరిం చారు. వైస్ ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులు, ఏట శ్రీనాథ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

అనంతపురం కార్పొరేషన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ భాగ్యలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. ఈ నెల 30న బుడ్డప్పనగర్ , వచ్చే నెల 3న ఇందిరాగాంధీనగర్, 5న మంగళవారి కాలనీ, 7న నాయక్‌నగర్, 10న నీరుగంటి వీధి, 12న రెండో రోడ్డు, 17న ఆదిమూర్తినగర్, 19న వినాయకనగర్, 26న శ్రీనివాస్‌నగర్, 31న అంబేడ్కర్‌నగర్‌లోని యూపీహెచ్‌సీలలో ఉదయం 9 గంటల నుంచి సాయం త్రం 5 గంటల వరకు కార్యక్రమాలు జరుగుతాయని కమిషనర్ తెలిపారు.

కల్పనకు డాక్టరేట్



ఏ. కల్పన

అనంతపురం: జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలోని కెమిస్ట్రీ విభాగంలో పరిశోధన చేసిన ఏ. కల్పనకు శుక్రవారం డాక్టరేట్ ప్రదానం చేశారు. జేఎన్‌టీయూ పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల కెమిస్ట్రీ విభాగాధిపతి ప్రొఫెసర్ కే. శేష మహేశ్వ రమ్మ పర్యవేక్షణలో 'అసెస్‌మెంట్ అండ్ మానిటరింగ్ ఆఫ్ గ్రౌండ్ వాటర్ క్వాలిటీ ఇన్ అండ్ అరౌండ్ రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ , కల మల్ల, ఎర్రగుంట్ల మండలం, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ అంశంపై పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురించారు.

ఇసుక ట్రాక్టరు సీజ్

అనంతపురం క్రైం: శింగనమల వైపు నుంచి వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను స్థానిక త్రీటౌన్ పోలీసులు శుక్రవారం సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారికి త్రీటౌన్ సీఐ ధరణీకిశోర్ గట్టి హెచ్చరికలు చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

● నగరంలో జోరువాన

నగరంలో వారం రోజులుగా వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. అప్పుడప్పుడు వర్షం విరామమివ్వగానే ఎండలు మండుతున్నాయి. సాయంత్రం వరకు సుర్రుమనే ఎండ కాస్తోంది. ఆ తర్వాత వాతావరణం చల్లబడి జోరు వాన కురుస్తోంది. శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షానికి నగరం తడిసి ముద్దయ్యింది. వాహ నదారులు, పాదచారులు తడుస్తూనే వర్షాన్ని ఆస్వాదించారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం:



నగరంలో జోరుగా కురుస్తున్న వర్షం



వర్షానికి తండ్రిచాటున తలదాచుకుంటున్న చిన్నారులు



అశోక్‌నగర్‌లో వర్షపు నీటిలో వెళ్తున్న వాహనాలు

కేర్ టేకర్ కోర్సులో ఉచిత శిక్షణ

అనంతపురం: ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో కేర్ టేకర్ కోర్సును ఉచితంగా అంది స్తున్నట్లు కేర్ టేకర్ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకుడు ఓబి రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సున్నవారై, 5వ తరగతి పూర్తి చేసి ఉన్న యువతీ, యువకులు అర్హులన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి జర్మనీ, సౌదీ అరేబియా, దుబా యిలో అవకాశాలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే విదేశాల్లో ఉద్యోగావకా శాలు కల్పిస్తామన్నారు. జర్మనీలో నెలకు రూ.లక్ష వేతనం వచ్చే కొలువులు దక్కుతాయన్నారు. ఆసక్తి ఉన్నవారు సెల్: 90597 23829లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.

టూరిస్ట్ బస్సులో చోరీ

అనంతపురం క్రైం: నగరంలోని వేణుగోపాల్‌నగ ర్‌లో పార్కింగ్ చేసిన టూరిస్ట్ బస్సులో దొంగలు చేతివాటం చూపారు. బస్సులోని 2 బ్యాటరీలు, 2 జాకీలు, 2 ఇన్వెర్టర్లు, టీవీ యాంపిల్‌ఫైర్‌ను అపహ రించారు. ఈ మేరకు శ్రీలక్ష్మీ టూర్స్ అండ్ ట్రావెల్స్ యజమాని ప్రభాకర్ శుక్రవారం స్థానిక వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.50 వేలకు పైగా విలువ చేసే పరికరాలు దొంగలు ఎత్తుకెళ్లారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.